రాజన్న ఆలయంలో తనిఖీలు

రాజన్న ఆలయ ఆవరణలో తనిఖీలు చేస్తున్న భద్రతా సిబ్బంది

వేములవాడ, ఏప్రిల్ 25: కశ్మీర్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో ఆలయాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేములవాడ రాజన్న ఆలయంలో శుక్రవారం భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రధాన ద్వారం వద్ద తనిఖీలు నిర్వహించిన తర్వాతే స్వామివారి ఆలయంలోకి భక్తులను అనుమతించారు. సీసీ పుటేజీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అనుమానితులను గుర్తించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ ఏఎస్ఐ మహేందర్ పరిశీలించారు.

మే డే విజయవంతం చేయాలి

వేములవాడ, ఏప్రిల్ 25: మేడే వేడుకలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని లేబర్ అడ్డా వద్ద కార్మిక దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. వేములవాడ పట్టణంలో 139వ మే డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నందున అన్ని కార్మిక వర్గాలు హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం వారు మే డే వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు లక్ష్మణ్, రాజయ్య, తోట వెంకటేశం, సంధ్య, రాజవ్వ, లక్ష్మి, పోషవ్వ తదితరులున్నారు.

గ్యారెంటీ పేరిట ఆంక్షలు!

- ధాన్యం కొనుగోళ్లలో ఆంక్షలు
- అండర్‌టేకింగ్‌కు అనుమతివ్వని సర్కారు
- బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరితో వెనక్కితగ్గిన రైస్‌మిల్లు యజమానులు
- అన్‌లోడింగ్ ఆలస్యంతో తిప్పలు
- వర్ష భయంతో ధాన్యం ప్రైవేట్‌కు విక్రయిస్తున్న అన్నదాతలు

రాగట్లపల్లిలో ప్రైవేటు వ్యక్తుల వాహనాల్లోకి ధాన్యం ఎక్కిస్తున్న హమాలీలు(ఫైల్)

ఇతర జిల్లాలో అండర్‌టేకింగ్‌కు అనుమతి ఇచ్చిన సర్కారు.. కేవలం సిరిసిల్లలోనే ఇవ్వకపోవడంతో రైస్‌మిల్లర్ల ధాన్యం దింపుకోవడం లేదు. బ్యాంకు గ్యారెంటీ పేరిట ఆంక్షలు విధిస్తుండడంతో కొనుగోళ్లలో జాప్యం జరుగుతున్నది. గ్యారెంటీలు లేకపోవడంతో తూకం వేసిన ధాన్యాన్ని గోదాములకు తరలిస్తుండగా, అక్కడ హమాలీలు లేక అన్‌లోడింగ్ ఆలస్యమవుతున్నది. దీంతో రోజుల తరబడి లారీలు నిలిచిపోతుండగా, డ్రైవర్లతోపాటు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అన్నదాతలు తమ వడ్లు దళారులకే అమ్ముకునేందుకు మొగ్గు చూపుతున్నారు.

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 : ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో అధునాతన, ఎక్కువ సామర్థ్యంగల పారాబాయిల్డ్ రైస్‌మిల్లులు రాజన్న సిరిసిల్లలోనే ఎక్కువగా 38 ఉన్నాయి. ఒక్కో మిల్లు 40 టన్నుల నుంచి 80టన్నుల సామర్థ్యం ఉన్నాయి. అయితే అధికారులు రైస్‌మిల్లు సామర్థ్యంలో 10శాతం గ్యారెంటీ అడగ్గా, గోడౌన్ కెపాసిటీలో శక్తిమేరకు దింపుకొనేందుకు బ్యాంకు గ్యారెంటీ ఇస్తామని మిల్లర్లు చెబుతున్నా అధికారులు అందుకు ఒప్పుకోవడం లేదు. కొద్దిరోజులుగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మిగతా జిల్లాల మాదిరిగా అండర్ టేకింగ్ తీసుకుని బ్యాంకు గ్యారెంటీకి అనుమతి కోసం అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు బ్యాంకు గ్యారెంటీ క్యాష్ రూపంలో ఇస్తే వారం పట్టొచ్చని.. ప్రాపర్టీ చూపిస్తే కనీసం 20రోజులు పడుతుందని చెబుతున్నారు. పూర్తి కెపాసిటీలో 10శాతం గ్యారెంటీ ఇవ్వాల్సిందేనని అధికారులు చెప్పడంతో మిల్లుల్లో ధాన్యం దింపుకొనేందుకు మిల్లర్లు వెనక్కితగ్గారు. దీంతో జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కోరుట్లపేట-బొప్పాపూర్ రహదారిపై నిలిచిపోయిన లారీలు

నిల్వ సామర్థ్యాలపై అనుమానాలు?

జిల్లాలోని పలు ప్రభుత్వ గోదాములు, ఇతర అవకాశాలను ఉపయోగించుకుంటే మొత్తంగా దాదాపు 60వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల స్టోర్స్ ఉన్నట్లు తెలుస్తున్నది. గత సీజన్ అంచనాను బట్టి ఈ సీజన్‌లో కూడా 2.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉండగా, ఇంత మొత్తం ధాన్యం నిల్వచేసే అవకాశాలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత సీజన్‌లో ధాన్యం సేకరణకు నెల సమయం పట్టినట్లు రైస్‌మిల్లర్స్ చెబుతుండగా, ఇప్పటికీ 12 రైస్ మిల్లులకు సంబంధించి బ్యాంకు గ్యారెంటీలు సమర్పించగా మిగతా రైస్‌మిల్లుల యజమానులు గ్యారెంటీలు సమర్పించలేదని తెలిసింది. అలాంటిది కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం కొద్దిపాటి గోదాముల్లో తక్కువ మంది హమాలీలతో అన్‌లోడ్ చేసేందుకు ఎంతకాలం పడుతుందని రైతుల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన వడ్లు లారీలు లేక సెంటర్లలోనే ఉంచారు. లోడ్ చేసిన లారీలు అన్‌లోడ్‌కు వెళ్లామనుకుంటే ఇప్పటికే సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ సర్దాపూర్‌లో గోదాం నిండిపోవడంతో బొప్పాపూర్‌కు తరలిస్తున్నారు. అక్కడ హమాలీలు లేక ఎక్కడి లారీలు అక్కడే నిలిచిపోయాయి. పది శాతం డిపాజిట్ ఎక్కువ మంది మిల్లర్లు చెల్లించక మిల్లులు అలాట్ కాకపోవడంతో కాంటాపెట్టిన వడ్లుసైతం లారీలు తీసుకెళ్లేందుకు ఆలస్యమవుతున్నది. ఇదంతా గమనిస్తున్న రైతులు వర్ష భయంతో తాము పండించిన ధాన్యాన్ని దళారీలకు అమ్ముకోవాల్సి వస్తున్నదని ఆవేదనగా చెబుతున్నారు.

అండర్‌టేకింగ్ అవకాశమివ్వాలి

ఇతర జిల్లాల మాదిరిగా మాకు బ్యాంకు గ్యారెంటీ విషయంలో అండర్‌టేకింగ్ అవకాశమిస్తే ధాన్యం దించుకుంటాం. ఒక్కసారిగా 10శాతం క్యాష్ డిపాజిట్ కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. కొంత సమయమిస్తే మేము బ్యాంకు గ్యారెంటీ డిపాజిట్ చెల్లిస్తాం. మరోసారి కలెక్టర్ సార్‌ను కలిసి అడుగాలని అనుకుంటున్నాం.

- చేపూరి నాగరాజు, అధ్యక్షుడు రైస్‌మిల్లర్స్ అసోషియేషన్ (సిరిసిల్ల)

ఒక్కటే గోదాంకు పెడితే లైనెప్పడత్తది

సొసైటోళ్లు వడ్లు కొంటలేరు. ఐకేపోళ్లు ఇబ్బందిపెడుతున్రు. వడ్లు ఎండవోసి 20రోజులైంది. వర్షానికి నానితే మల్ల ఎండబోసిన. సెంటర్ల అమ్ముదామంటే సర్దాపూర్‌కాడ లారీలు బాగా ఉన్నయంటున్రు. మా దగ్గర నింపిన లారీ రెండు రోజుల నుంచి ఇక్కడే ఉన్నది. అదెప్పుడు ఖాళీ అయితదో.. మల్ల ఎప్పుడత్తదో తెలువది. ఇగ మా వడ్లు ఎప్పుడు కొంటరో.. ఓ పక్క మొగులుగావట్టె. రోజు ఈడనే కావలి ఉండుడు అయితాంది. మల్ల వానొస్తే ఎట్లని ఏడికయితే గాడికని రూ.1,800చొప్పున ప్రైవేటోళ్లకు 300బస్తాలు అమ్మిన.

- కాస రాజేశం, రైతు (రాగట్లపల్లి)

ప్రైవేటోళ్లకు అమ్మిన

వడ్లు జోకినంక జెల్లిజెల్లి తీస్కపోతే ఇబ్బంది ఉండది. జోకిన వడ్లే సరిగ ఇక్కడి నుంచి పోతలెవు. మొగులు గావట్టె వడ్లు నానిపోతె మల్లమల్ల ఎండబోసుడు తిప్పలైతది. నాకు మూడెకరాలాల్ల పంటేస్తె రోగంబడి పంటంత కరాబైంది. 150 బస్తాలచ్చినయ్ దీని కోసం కేంద్రంల పోసి తిప్పలు పడేదానికంటే బయటమ్మిందే నయమని ప్రైవేటోళ్లకు అమ్మిన

- నెత్తెట్ల జీవన్, రైతు (రాగట్లపల్లి)

నాల్గు రోజులైంది వడ్లు దించుతలేరు

నేను వెంకటాపూర్ ఐకేపీ కేంద్రం నుంచి మూడు రోజుల కింద బొప్పాపూర్ గోదాముకు వడ్లు తెచ్చిన ఇప్పటికింకా దించుతలేరు. మిల్లులకు అలాట్ చేసినా బాగుంటుండె. ఇక్కడ తాగెతందుకు నీల్లుగూడ లెవ్వు తెచ్చుకుందామన్న గొల్లపల్లి బస్టాండు పోవాలె ఏమన్న తిందామన్న అక్కడికే పోవాలె. బాగ ఇబ్బందైతుంది.

-మద్దెల నరేశ్, డ్రైవర్ (వెంకటాపూర్)

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ సావనపెల్లి గంగారాజు W/o. జెలేందర్ , D/o. తర్రె లక్ష్మినారాయణ R/o. రుద్రంగి గ్రామం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించు చున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC బిల్డింగ్ ఇ.నెం. 3-89, మరియు దీనియొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 203.22 చ||గజాలు రుద్రంగి గ్రామం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయ మునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 26-04-2025 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్ న్యాయవాది బి.ఎస్సీ., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ షేక్ ఫతిమాబి W/o. షేక్ హైదర్, R/o. దుమాల గ్రామం ఎల్లారెడ్డిపేట మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించు చున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన రేకుల ఇల్లు ఇ.నెం.6-77 మరియు దీనియొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 242 చ||గజాలు దుమాల గ్రామం ఎల్లారెడ్డిపేట మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయ మునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 26-04-2025 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్ న్యాయవాది బి.ఎస్సీ., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. సావనపెల్లి జేలెంధర్ S/o. లస్మయ్య, R/o. రుద్రంగి గ్రామం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించు చున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఇ.నెం.3-18కు చెందిన ఖాళీస్థలం విస్తీర్ణం 242.చ.గలు రుద్రంగి గ్రామం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయ మునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 26-04-2025 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్ న్యాయవాది బి.ఎస్సీ., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ పత్రి యాదవ్య W/o.సురేష్, R/o. హనుమాన్ నగర్, తీగలగుట్టపల్లి, ఆరెపల్లి (రూరల్) కరీంనగర్ జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించు చున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీనియొక్క విస్తీర్ణం: 210.97 చ|| గజాలు , దీనియొక్క సర్వేనెంబరు: 1374/A, ఇ.నెం.3-93 ఇంటి దగ్గర, చంద్రంపేట, సిరిసిల్ల పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయ మునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 26-04-2025 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్ న్యాయవాది బి.ఎస్సీ., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ పల్లి గంగు W/o. నారాయణ, R/o. రుద్రంగి గ్రామం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించు చున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన మరియు రేకుల ఇల్లు గల ఇ.నెం.17-3, మరియు దీనియొక్క ఖాళీస్థలం మొత్తం విస్తీర్ణం: 251.73 చ||గజాలు, రుద్రంగి గ్రామం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయ మునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 26-04-2025 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్ న్యాయవాది బి.ఎస్సీ., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ పాక శంకరయ్య W/o. రాజయ్య, R/o. రామలక్ష్మణపల్లి H/o. అవునూర్ గ్రామం ముస్తాబాద్ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించు చున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీనియొక్క విస్తీర్ణం: 472 చ||గజాలు దీనియొక్క సర్వేనెంబరు : 649 ఆ, రామలక్ష్మణపల్లి H/o. అవునూర్ గ్రామం ముస్తాబాద్ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయ మునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 26-04-2025 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్ న్యాయవాది బి.ఎస్సీ., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

ఫాజుల్‌నగర్‌లో వైద్య శిబిరం

వేములవాడ రూరల్, ఏప్రిల్ 25 : వేములవాడ రూరల్ మండలం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో కిడ్నీ సమస్యతో బాధపడుతున్నవారి ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ సాయికాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమ, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కొండల్‌రావు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏంజెలీనా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఇక్కడ ఎమ్ఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలున్నారు.

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

రుద్రంగి, ఏప్రిల్ 24: ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేసి కొనుగోలుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చెర్మన్ చెలుకల తిరుపతి, నాయకులు తర్రె మనోహర్, రైతులు పాల్గొన్నారు.

మలేరియా నిర్మూలనకు సహకరించాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేటలో మలేరియా అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, వీవో అనిత

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25: మలేరియా నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా వైద్య సిబ్బందికి తెలిపారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అవగాహన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత రెండేండ్ల నుంచి సున్నా మలేరియా కేసులు నమోదు కావడంలో సిబ్బంది కృషి మరువలేనిదన్నారు. అనంతరం మలేరియా అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇక్కడ డీఎంఎచ్‌వో రజిత, జిల్లా మలేరియా అధికారి అనిత, సీఎచ్‌సీ సూపరింటెండెంట్ ప్రదీప్, వైద్యాధికారులు సరియా అంజుమ్, తదితరులు ఉన్నారు.

ధాన్యం ఎప్పటికప్పుడు తూకం వేయాలి

ముస్తాబాద్, ఏప్రిల్ 25 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎప్పటికప్పుడు తూకం వేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్‌లో ఐకేపీ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఇక్కడ వెంట తహసీల్దార్ సురేష్‌కుమార్, కేపీ సిబ్బంది ఉన్నారు. అలాగే, ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను వివరించారు. ఇక్కడ ఆర్డీవో రాధాభాయి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తలారి రాణి, తదితరులున్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పని చేయాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 25 : మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ మహేశ్ బి గితె, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. సమావేశంలో ఎస్పీ మహేశ్ బి గితె, సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధా బాయి, అసిస్టెంట్ లేబర్ అధికారి నాజర్ అహ్మద్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ భవాని, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష, అధికారులు పాల్గొన్నారు.

సన్నవడ్ల సేకరణకు రైస్ మిల్లులు సిద్ధం

జిల్లాలో సన్నవడ్లు పండించిన రైతుల ధాన్యం సేకరించేందుకు రైస్ మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతులు తమ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమ శాతంతో విక్రయించాలని కలెక్టర్ సూచించారు.

ఊరూరా..రజతోత్సవ సంబురం

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 25: తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ బీఆర్ఎస్ 25 వసంతాలు పూర్తి చేసుకోబోతున్నది. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు ఈనెల 27న హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో పార్టీ రజతోత్సవ సభకు ఏర్పాట్లు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఊరూరా రజతోత్సవ సంబురం నెలకొన్నది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజవర్గంలో సభ జోష్ ఊపందుకున్నది. కేటీఆర్ పిలుపు మేరకు ప్రతి గ్రామంలో పార్టీ జెండా గద్దెలను ముస్తాబు చేశారు. కేటీఆర్ పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతోపాటు సీనియర్ నేతలు సిరిసిల్ల పట్టణం, తంగళ్లపల్లి, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్ మండలాల అధ్యక్షులు, ముఖ్య నేతలు కేటీఆర్ ఆదేశాలను వివరిస్తూ, ఎప్పటికప్పుడూ సూచనలు, సలహాలు అందిస్తూ సర్వం సిద్ధం చేస్తున్నారు. సిరిసిల్ల నియోజక వర్గం నుంచి సభకు భారీగా జనసమీకరణ చేసి, తరలేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. లక్ష్యానికి మించి స్వచ్ఛందంగా ప్రజలు వచ్చేందుకు సుముఖంగా ఉన్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

రాజీవ్‌నగర్‌లో పార్టీ జెండా గద్దెను సిద్ధం చేసిన నేతలు

బెదిరింపులకు పాల్పడిన ఇద్దరిపై కేసు

చందుర్తి,ఏప్రిల్ 25: బెదిరింపులకు పాల్పడిన ఘటనలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ అంజయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కాటిపెళ్లి రాజిరెడ్డికి చెందిన కొంత భూమి సర్వే కొలతల్లో భాగంగా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన గుండెకర్ల తిరుపతికి సంబంధించిన భూమిలో అదనంగా ఉన్నట్లు సర్వేయర్ నిర్ధారించారు. నిర్ధారించిన భూమికి హద్దుకనిలను ఏర్పాటు చేయగా భూమి విషయంలో వివాదం నెలకొంది. హద్దు కనిలను తొలగించి చంపేస్తామని బెదిరింపులకు పాల్పడిన ఘటనలో ఎన్గల్ గ్రామానికి చెందిన గుండెకర్ల తిరుపతి, గుండెకర్ల విజయపై కేసు నమోదు దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నలుగురిపై చర్యలు తీసుకోవాలి

- తమ కూతురులాంటి పరిస్థితి మరే అభికారికి రావద్దు
- ప్రియాంక తండ్రి రాజేశం

తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో మాట్లాడుతున్న కార్యదర్శి ప్రియాంక, కుటుంబసభ్యులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 25: తన కూతురుని వేధించిన బద్దెనపల్లికి చెందిన నలుగురు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రియాంక తండ్రి రాజేశం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు కొదాది మల్లేశ్‌బాబు, గుగ్గిల్ల శ్రీకాంత్‌గౌడ్, అభిగౌడ్, రాజు వేధింపులతోనే తన కూతురు మనోవేదన చెంది ఇంట్లో నుంచి వెళ్లిపోతే తిరిగి తీసుకువచ్చామని గురువారం ఎస్పీని కలిసి, సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. సిరిసిల్ల పోలీసుల సూచన మేరకు శుక్రవారం తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామ్మోహన్‌ను కలిశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తమ కూతురును వేధించినవారిపై ఫిర్యాదు చేశామని, పోలీసులు విచారణ చేస్తున్నారన్నారు. తాము ఎఫ్ఐఆర్ కాపీ తీసుకోవడానికి తంగళ్లపల్లి ఠాణాకు వచ్చినట్లు చెప్పారు. తమ కూతురు విషయంలో ఎస్పీతోపాటు పోలీసులు సహకరించారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్ల